5. నా తనువు నాత్మయు – నాకుఁ గల్గిన వన్ని – నా తండ్రి యిచ్చితివి – నాకు నీ కృప చేత ॥నేను॥

– పులిపాక జగన్నాథము

## 446 నా సిలువ

రా –బిలహరి (చాయ :హలెలూయ యనిపాడుఁడీ) తా–త్రిపుట

యేసు! నా సిలువ నెత్తి – యిప్పుడు నే – నీ సుమార్గముఁ బట్టితి = నా స్వజనము లనాదరంబునఁ – ద్రోసినను పగజేసిన – నా సమస్తము నీవెగా యిక – నే సరకుగొన నేమియున్ ॥యేసు॥

1. ఎన్ని శ్రమలు వచ్చిన – లోకపు టాశ – లన్ని భిన్నము నొందిన = నన్ను ఖిన్నునిజేయ నేరవు – సన్నుతుండును స్వర్గము – నన్ని నావైయున్న విగ నిఁక – నన్నుఁ గదుపున దెవ్వరు ॥యేసు॥

2. ఆపదల్ ననుఁ జుట్టినఁ – జేరుదు నే – నో పరాత్పర రొమ్మునఁ = బ్రావ కుండవు పతితుఁడై నీ – దాపు జేరిన వానికిన్ – దాప మాపుచు సంతసంబిడి – ధన్యుఁ జేయుదు వీవెగా ॥యేసు॥

3. నినుఁ బ్రేమించెదు తండ్రిని – నా యాత్మా – నిను రక్షించిన క్రీస్తును = గనుమునిన్నుఁ జొ –చ్చిన ప్రియాత్మను – ఘన త్రైకుని నిత్యమున్ – గొనుము రక్షణ, పాపము చిం – తను విడిచి యిం కెన్నఁడున్ ॥యేసు॥

4. విశ్వాస కవచంబును – మేను నిడి – విజ్ఞాపనము చేయుము = శాశ్వతంబగు రాజ్యమునకును – సదయుఁడౌ ప్రభువు నడుపు – విశ్వసితము లభించునట నీ – విన్నపము స్తుతి యౌనుగా ॥యేసు॥

– వంతగాని పరదేశి

## 447 సమర్పణ

రా –యమునాకళ్యాణి తా–అట

సృష్టిపితా – సర్వోన్నతా = సమర్పింతున్ – సర్వస్వమున్

1. భూమి ఆకాశము నీవే – భూధర శిఖరములు నీవే = భూ ప్రజలు నీవారే – బలశౌర్యములు నీవే ॥సృష్టి॥



2. మా వెండి బంగారములు నీవే – మాకున్న వరములు నీవే = మా దేహముల్ – మా గేహముల్ మా జీవితము నీవే ॥సృష్టి॥

3. వెలలేని గాలి వెలుతురులు – విలువైన పాడి పైరులు = వివిధంబులైన దీవెనలు – నీ కరుణా వర్షములు ॥సృష్టి॥

4. పరిశుద్ధ గ్రంథపు పలుకులు – పరలోక తేనె చినుకులు = ప్రభు యేసుని మాటలు – మా వెల్గు బాటలు ॥సృష్టి॥

5. మాదంత నీదే మహా దేవా – మా రాజువయ్యా యెహోవా = మా తనువుల్ మా బ్రతుకుల్ మా యావదాస్తి నీవే ॥సృష్టి॥

6. మేమిచ్చు కాన్క యేపాటిది? యే ప్రేమ నీకు సాటిది? = మోక్ష నాథా యేసుప్రభో – అంగీకరించువిభో ॥సృష్టి॥

7. తండ్రి కుమార శుద్ధాత్ముడా – త్రియేక దేవ స్తోత్రముల్ = దాత వీవే నేతవీవే – దేవాది దేవుండవే ॥సృష్టి॥

–డి.వి.డానియల్

## 448 సమర్పణ ప్రార్థన

రా –ముఖారి తా–అట

కొనుము మా హృదయంబు – లను నీకర్పించెద – మనయము నుతి యించుచు = ఘనముగాఁ గృపచేత మముఁ గా – చినను మే మెంతయు నసర్హుల – మనుచు నీ పాదముల కెరగుచు – ననిశమును నీ కృపఁ దలంతుము ॥కొనుము॥

1. బలహీనులము మేము – బలవంతుఁడవు నీవు – బల మిచ్చి మము నడుపుము = ఇలను మే మిఁక బ్రతుకు దివసం–బులను నీ పద భక్తిచే నెపుడలయ కుండగ మమ్ముఁ గదు ని – ర్మలిన హృదయులఁ జేసి కరుణను ॥కొనుము॥

2. ఘోరారణ్యము భువి వి –చార సంకలితము – భూరి భయంకరము = దారి లేదిఁక నీవు దప్ప – వేరె సాధన మెచటఁ గానము – కోరి మము నందరిని నీదరి – జేరుకొను మార్గమును జూపు ॥కొనుము॥

3. గత వత్సరమున నీ – యతులమౌ కృపచేత – పతితుల మముఁ గాచితి = వతి వినమ్రుల మగుచు మామా – మతులలో నీ ప్రేమఁ దలఁచుచు – మతి విహీనతే వీడి యిఁక నిను – సతతతము సేవింతు మయ్య ॥కొనుము॥